

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# రేవంత్‌రెడ్డి నివాసంలో కనుల పండువగా చండీహోమం

-భారీగా తరలివచ్చిన జనం-అన్నదాన కార్యక్రమం
-ప్రజల మేలు కోసమే చండీహోమం
-టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి



చండీయాగంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**కొడంగల్,సెప్టెంబర్ 29ప్రభాతవార్త**

తెలంగాణా రాష్ట్రం సుభిక్షంతో పాటు ప్రజల మేలు చేకూరాలనే సంకల్పంతో మూడు రోజుల పాటు చండీహోమం పూజలు నిర్వహించినట్లు టీపీసీసీ అద్యక్షులు,ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో మూడు రోజుల పాటు నిర్వహించిన చండీహోమం అఖరి రోజు చండీహోమం కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో రేవంత్‌రెడ్డి నివాసంజనంతో కిక్కిరిసింది. చండీహోమం పూజలకు హజరైన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చండీహోమం ముగింపులో భాగంగా శుక్రవారం టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి,గీతారెడ్డి దంపతులు,కుటుంబ సభ్యులు హజరైయ్యారు.ఈ సందర ్భంగా వేదపండితులు కిట్టుస్వామి అద్వర్యంలో లక్ష్మీనారాయణ జ్యోషి, జయతీర్థాచారీ,దత్తుస్వామిలతో పాటు 21మంది రుత్వికుల వేద మంత్రోచ్ఛరణల మద్య శాస్త్రోక్తంగా కుమారిక పూజ,కుసుమాండబలి పూజల అనంతరం చండీహోమం పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజల అనంతరం వేదపడితులు రేవంత్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.తెలంగాణాలో ప్రజా రంజక పాలన రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమం,అభివృద్ది రాష్ట్రంలో సమాన స్దాయిలో ఉండాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.చండీయాగంతో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ,సమానత్వం,సమాన అభివృద్ది సిద్దించాలన్నారు.తెలంగాణాకు మంచి రోజులు వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పిన ఆయన కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను ఈ స్దాయికి వచ్చానని,భవిష్యత్తులో కూడా కొడంగల్ ప్రజల ఆశీస్సులు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు పూజల్లో రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.కార ్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,కొడంగల్,కోస్గి,మద్దూర్,బొంరాస్‌పేట్,దుద్యాల,దౌల్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్,వార్ల విజయ్‌కుమార్,కొడంగల్ నయ్యూం,బోడి వెంకట్‌రెడ్డి, వెంకట్రావ్,నాగులపల్లి నరేందర్,వెంకట్రాములుగౌడ్, జయక్రిష్ణ,నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, రెడ్డిశ్రీనివాస్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**కందుకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

కందుకూరు మండలంలో ఆదివారం అక్టోబర్ 1 వ తేదీన రాష్ట్ర విధ్యాశాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి పర్యటిస్తున్నట్లు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 11.30 గంటలకు మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట రెవెన్యూ పరిధిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయతలపెట్టిన ప్రభుత్వ మెడికల్‌కాలేజీ కి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంగారెడ్డి కోరారు.

# ఎన్నికల నిర్వహణకు అధికారులు,సిబ్బందికి శిక్షణ

-ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల వారికి పూర్తి స్థాయిలో అవగాహన
-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించటానికి శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న సంబంధిత అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

రానున్న శాసనసభ ఎన్నికల నిర్వాహణలో విధులు నిర్వహించే అధికారులకు,సిబ్బందికి పూర్తి స్థాయి అవగాహన పొందటానికి పలు అంశాలపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేవ మందిరంలో జిల్లా పరిధిలోని మేడ్చల్, ఉప్పల్, మల్కాజ్‌గిరి అసెంబ్లీ నియోజకవర్గాల అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఉదయం నిర్వహించగ, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గాల అధికారులకు, సిబ్బందికి సాయంత్రం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఎన్నికలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయం (ఖర్చు)పై, ఎన్నికల విధుల నిర్వాహణపై అధికారులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ ఎన్నికలు-2023 అభ్యర్థుల వ్యయంపై శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ట్రైనింగ్ అధికారులుగ జడ్పీసిఇఓ దేవసహాయం, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి కేశురామ్ పాల్గొనగా, రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్, డిసిఓ శ్రీనివాస్‌మూర్తి, జిల్లా ట్రెజరీ అధికారి నర్సింహ్మారావు, ఆయా షయాలపై సుమారు 200మంది అధికారులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. దీనిలో ఎన్నికల్లో విధుల నిర్వాహణ, ఎన్నికల వ్యయానికి మానిటరింగ్ చేయటంపై, ఈవిఎంలు,పోలింగ్ కేంద్రాలు, చట్టపరమైన నిబంధనలు, ఫిర్యాదులు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో కార్యచరణను చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టి,విఎస్‌టి, వివిటి, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీకళాశాలలో ఓటరు అవగాహన

-డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో జరిగిన స్వీప్ కార్యక్రమం





శామీర్‌పేటలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహనలో మెహంధీ పోటీల్లో విజేతగ నిలిచిన విద్యార్థినికి బహుమతిని అందజేసిన సర్పంచు వి.బాలమణి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి,విద్యార్థినిలు తదితరులు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 29, ప్రభాతవార్త**

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్‌పేట) లో విద్యార్థినిలకు ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినిలకు మెహందీ పోటీలను కూడ నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు హక్కు, నమోదు వినియోగం, ఓటు ప్రాధాన్యత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగ ఆ కళాశాల విద్యార్థినిలను ప్రోత్సహించటానికి ఓటరు అవగాహన కార్యక్రమం (స్వీప్) లో భాగంగ మెహందీ పోటీల కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణిల ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం జరిగింది. దీనిలో శామీర్‌పేట గ్రామ సర్పంచు వి.బాలమణి, గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ తరపున మౌనిక, కళాశాల నుంచి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణిలు పాల్గొనటం జరిగింది. దీనిలో కళాశాల అద్యాపకులు,విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినిలు వేసిన మెహందీలో ఓటరుగ నమోదు, ఓటు హక్కు వినియోగం, ప్రాధాన్యత అంశాలపై మెహందీ వేయటం ద్వారా అందరికి మెసేజ్ వెళుతుందని అన్నారు. విద్యార్థినిలకు నిర్వహించిన మెహందీ పోటీల కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. మెహందీ పోటీల్లో విజేతగ నిలిచిన విద్యార్థినికి బహుమతిని గ్రామ సర్పంచు వి.బాలమణి, కార్యదర్శి మౌనిక, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణిలు అందజేశారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా డిఆర్‌డిఓ కె.పద్మజారాణి సూచనల మేరకు ఆ కళాశాలలో స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ,యువకులు తమ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలని, అందరికి సమాచారం అందేలా చూడాలని విద్యార్థినిలకు వారు అవగాహన కల్పించారు.



విద్యార్థినిలకు మెహందీ పోటీలు నిర్వహించి ప్రదర్శనగ చూపుతున్న విద్యార్థినిల దృశ్యం

# పైపు లైను లీకేజితో కలుషితమవుతున్న తాగునీరు

-పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
-ఆందోళన చెందుతున్న ఖానాపూర్ గ్రామస్థులు



ఖానాపూర్‌లో లీకేజైన వాటర్ సప్లై పైపు

**పెద్దేముల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:**

పైపు లైను లీకేజితో తాగునీరు కలుషితమవుతున్న ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పెద్దేముల్ మండలం ఖానాపూర్‌లో రెండు నెలల క్రితం పైపులైను లీకేజి కావడంతో మరమ్మత్తుల కోసం తవ్వి వదిలేసారు. ఇంతవరకు మరమ్మత్తులు చేయకుండా పైపులైను వదలి వేయడంతో గ్రామస్థులు ఆగ్రం వ్యక్తంచేస్తున్నారు. అయితే పైపు లైను పక్కనే ఓ వ్యక్తికి సంబందించిన సెప్టిక్ ట్యాంకు నీరు లీకేజైన పైపులో కలవడం వల్ల తాగునీరు కలుషిత మవుతోందని గ్రామస్థులు వాపొతున్నారు.కలుషిత నీరు తాగడం వల్ల వివిద రోగాల బారిన పడుతామెమోనని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామ సర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి పైపులైను లీకేజిని అరికట్టి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# మోడీ సభను విజయవంతం చేయండి



. సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు మధుసూధన్‌రెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** అక్టోబర్1న మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కిషాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూధన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్‌లు అన్నారు. సభ విజయవంతం చేయాడానికి బూత్ కమిటీ స్థాయితో పాటు అన్ని స్థాయిల వరకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగసభను పురష్కరించుకుని క్రియాశీలక నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావే శానికి వీరు హాజరై జన సమీకరణపై సమీక్ష నిర్వహించారు. మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనాన్ని తరలించాలని తీర్మానించారు. నాయకులు, కార్యకర్తలు అందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, నాయకులు దుడ్డు కృష్ణ, గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, మంగళపల్లి సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, లక్ష్మణరావు, తల్లోజు విజయ్‌కృష్ణ, వరికుప్పల శ్రీను, కెకెశ్రీను, గణేశ్, రాఘవేందర్, వెంకటేశ్, శివశంకర్, రాజశేఖర్, శివ, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా అదనపు ఎస్పీగా రవీందర్‌రెడ్డి

**వికారాబాద్,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీగా యు.రవీందర్‌రెడ్డి ని నియమించినట్లు పోలీసు ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాసరావు సీఐడీ విభాగానికి బదిలీ చేసి, సీఐడీలో విధులు నిర్వహిస్తున్న రవీందర్‌రెడ్డిని వికారాబాద్‌కు బదిలీ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. త్వరలోనే రవీందర్‌రెడ్డి బాద్యతలు స్వీకరించనున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

## అక్టోబర్ 3న ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ ఎంపికలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** అక్టోబర్ 3వ తేదీన మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు తూంకుంట క్రీడాపాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదరి ్శ డి.వినోద్‌కుమార్ తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలుర, బాలికల అథ్లెటిక్స్ ఎంపికలు స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. జోనల్ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిజికల్ డైరక్టర్లు, పిఈటీలు క్రీడాకారులకు సంబంధించిన ఆధార్‌కార్డు, భోనాఫైడ్, ఎలిజబిలిటీ ఫారాలు, ఫోటోలతో పాటు ప్రధానోపాధ్యాయుల సంతకాలు తీసుకొని ఉదయం 7 గంటల లోపు పంపించాలని సూచించారు. అథ్లెటిక్స్ పోటీల ఎంపికలకు సంబంధించి ఇంచార్జ్ టి.నాగరాజు సెల్ 9849730980 లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలన్నారు. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పాఠశాలల నుంచి వచ్చే క్రీడాకారులు ప్రతి ఈవెంట్‌లో ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంటుందని ఇద్దరు ఎంపికలకు రావాలని పీడీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

# పచ్చని చెట్టుపై గొడ్డలివేటు

-వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనం



చాకలిధని గుట్ట తండా జెపి దర్గా వెళ్లే దారిలో అమానుషంగా చెట్టును నకికిన దృశ్యం

**నందిగామ సెప్టెంబర్29,ప్రభాతవార్త :**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అంటారు.సమస్త జంతు జీవజాలనికి ప్రాణవాయువునందించే చెట్లును అడ్డగొలుగా నరికి వాల్టా ప్రభుత్వ చట్టానికి తూట్లు పోడుస్తున్న పట్టించుకునే దిక్కే కరువైది.ఒక ప్రక్క తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా వేల కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటుతున్న ఆశించిన ఫలితం కానరావడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.నందిగామ మండలం చాకలిధనిగుట్ట గ్రామపంచాయతీ పరిధిలో జెపి దర్గా వెళ్లే దారిలో ఉన్న ఎళ్లనాటి వేపచెట్టును రంపంతో కోసి గొడ్డలతో నరికేశారు.చెట్టు కొమ్మలు విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని చెట్టు వెర్లతో పరిశ్రమ పునాదిలోకి వస్తూ నెర్రెలు వస్తున్నాయని ,కొమ్మలు వైర్లకు తగిలి విద్యుత్ అంతరాయం కల్గిస్తున్నాయని తీరొక్క మాటలు చెబుతూ నీడనిచ్చే చెట్లను అడ్డగోలుగా నరికేస్తున్నారు.ఈలాగే నరుకుంటూ పోతే మానవ మనగడ ప్రశ్నార్థకమే ..

# రేపు సుదర్శన హవనం వార్షికోత్సవం

-శ్రీవిల్లిపూత్తూరు నుంచి ఆచార్యుల రాక



ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

అక్టోబర్ 1వ తేదీన ఎదులాబాద్‌లోని శ్రీగోదారంగమన్నార్ నాయకస్వామి దేవస్థానంలో శ్రీసుదర్శన హవనం వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు తెలిపారు. దేవాలయంలో వార్షికోత్సవం సందర్భంగా సుదర్శన హోమం వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గోదారంగనాయకస్వామి/ వేణుగోపాలస్వామి దేవాలయాలకు చెందిన ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల ఆచార్యులు శ్రీపెరంబుదూరు రామానుజుల జన్మస్థలక్షేత్రం నుంచి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వార్షికోత్సవం సుదర్శన హోమం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తమిళనాడు రాష్ట్రం శ్రీవిల్లిపూత్తూరు అండాల్ ఓవిల నుంచి పెరియాళ్వార్, విష్ణుచిత్తుల వంశస్తులు శ్రీసుదర్శన ఆనందరామకృష్ణన్‌స్వామిలు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఇద్దరు ఆచార్యులను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావించి ధర్మకర్తలు, భక్తులు హవనం తిలకించి రంగనాయకస్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# కనుల పండుగగా సాగిన శోభయాత్ర..ప్రశాంతంగా నిమజ్జనం

-చేవెళ్ల లడ్డును రూ.22,11,000 వేలకు కెటిఆర్ గ్రూప్ కైవసం

**చేవెళ్ల,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

బై..బై.. చేవెళ్ళ గణేషా..వెళ్లి రావయ్యా.. మా బోజ్జ గణపయ్యా అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. 11 రోజులు పాటు పూజలందుకున్న గణపయ్యను చేవెళ్ల గ్రామం నుండి గుండం వరకు శోభయాత్రను నిర్వహిచారు. ప్రత్యేకంగా పూజలు చేసి చేవెళ్ల గుండంలో వినాకుడిని నిమజ్జనం చేశారు.చేవెళ్ల రచ్చబండ వద్ద వినాయకుడి వద్ద ఏర్పాటు చేసిన లడ్డును వినాయక ఉత్సవ కమిటి సభ్యుడు కుంచం నవీన్ వెలం పాట వేశారు. చేవెళ్లలో వెలం పాటలో వినాయకుడి లడ్డును చేవెళ్లకు చేందిన కావడి తిరుపతిరెడ్డి వర్గం వెలం పాటలో 22,11,000 రూపాయలకు కైవసం చేసుకుంది. వినాయకుడి లడ్డును కైవసం చేసుకోవడం ఇదే మొదటి సారి కావడంతో కావడి తిరుపతిరెడ్డి వర్గం వినాయకుడి వద్దకు వచ్చి నగదు 22,11,000 రూపాయలను చెల్లించి లడ్డును నెత్తిన ఎత్తుకుని గ్రామస్తులకు రుణపడి ఉంటామన్నారు. కావడి తిరుపతి రెడ్డి వర్గం సభ్యులు మొత్తం అనందంతో లడ్డును తీసుకుని సబరాలు చేసుకున్నారు. వినాయకుడి లడ్డును దక్కించుకున్న కావడి తిరుపతి రెడ్డికి చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,ఆగిరెడ్డి, మంగళి యాదగిరి, నత్తి క్రిష్ణారెడ్డిలు అభినందనలు తెలిపారు. కావడి తిరుపతిరెడ్డి చేవెళ్ల అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తున్నాడని, చేవెళ్లలో తిరుమలి తిరుపతి దేవాస్దానం కళ్యాణమండపం నిర్మించేందుకు వావడి తిరుపతి రెడ్డి వర్గం సుమారు 40 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారన్నారు. వినాయక శోభయాత్రలో వినాయక లడ్డు వెలం పాటలో స్టేజిపైకి గ్రామ పంచాయతీ పాలక వర్గంతో పాటు ప్రజా ప్రతినిధులు ఎక్కెందుకు వెళ్లగా గ్రామస్తులు అందరు అడ్డుకున్నారు. స్జేజిపైన వినాయక ఉత్సవ కమిటి సభ్యుడు నవీన్ మాత్రమే ఉండాలని పట్టుపట్టారు. దీంతో చేసేదేమిలేక గ్రామ పంచాయతీ పాలక వర్గంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడ లడ్డువెలంకుముందు స్జెజి మీందకు ఎక్కలేదు. లడ్డు వేలం పూర్తియిన తరువాత పాలక వర్గంతో పాటు ప్రజా ప్రతినిధలు స్జేజిపైకి ఎక్కి గ్రామ అభివృద్దికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాటుపడుతున్నారన్నారు.



చేవెళ్లలో లడ్డును ఇరవై రెండు లక్షల 11వేయిల రూపాయలకు కైవసం చేసుకున్న కావడి తిరుపతి రెడ్డి వర్గం

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి



మేడ్చల్‌లో చేపట్టిన సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

**మేడ్చల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృణ, ప్రేమలత డిమాండ్ చేశారు మేడ్చల్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె శిభిరానికి శుక్రవారం విచ్చేసిన వారు మాట్లాడుతూ మద్యాహ్న భోజన కార్మికులు కష్టపడి విద్యార్థులకు వంట చేస్తున్నారని, బిల్లులు సక్రమంగా రాకున్నా చిన్నారులకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని వంట చేసి అందిస్తున్నారని తెలిపారు. సకాలంలో బిల్లులు అందక కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫాం అందించి, నెలకు రూ 18 వేల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేని ఎడల మద్యాహ్న భోజనాన్ని బంద్ చేసి సమ్మెను ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయలక్ష్మి, భాగ్య, మంగ, లత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నూతన భవనానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ సెప్టెంబర్29,ప్రభాతవార్త :**
శంషాబాద్ పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 725 ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ పరిపాలన భవన నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, దీపా మల్లేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, పాల్గొన్నారు.

## మేకగూడ ప్రగతికి నాట్కో కంకణం

**-కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి స్లాబ్**
**-శరవేగంగా కొనసాగుతున్న పనులు**



మేకగూడలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం స్లాబ్ పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**నందిగామ సెప్టెంబర్29,ప్రభాతవార్త :**
విద్య, వైద్యం ఉపాధితో పాటు సామాజిక సేవల్లో పల్లెల రూపురేఖలు మార్చేందుకు నాట్కో ట్రస్ట్ కంకణం కట్టుకొని అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. నందిగామ మండలం మేకగూడ గ్రామంలో నాట్కో ట్రస్ట్ సౌజన్యంతో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం నిర్మాణ పనులకు సర్పంచ్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో స్లాబ్ పనులకు పూజలు చేశారు. అనినన హంగులతో, అత్యాధునిక సౌకర్యాలతో గ్రామపంచాయతీ భవనంతో పాటు ఆర్టీసి బస్ సిబ్బంది నైట్ షెల్టర్ అదనపు గది నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిర్మలా దామోదర్ రెడ్డి, చింతల పల్లి దామోదర్ రెడ్డి, చెన్నయ్య, సత్యనారాయణ రెడ్డి, నాట్కోట్రస్ట్ రాజు, పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు



బీఆర్ఎస్ పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 29,(ప్రభాతవార్త):**
బీఆర్ఎస్ పార్టీ అభివృద్యే లక్ష్యంగా ముందుకు సాగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్, బీజెపి పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్శితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్. రాములు. గోపాల్‌రెడ్డి, ముస్తఫా, రాంచంద్రయ్య, దూలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పై ప్రజల తిరుగుబాటు తప్పదు

**-టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి**



మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పిఏసిఎస్ డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రావు, బానుచందర్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు.

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, బిఆర్ఎస్‌పై ప్రజల తిరుగుబాటు తప్పదని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు అధ్వర్యంలో శుక్రవారం హయత్‌నగర్ పిఏసిఎస్ డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రావు,, పగడాల నాగేష్, భానుచందర్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో బిఆర్ఎస్ చేస్తున్న అవినీతి పాలనను తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జెడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్, ఆబ్దుల్లాపూర్మెట్ జెడ్పిటిసి బింగి దాసుగౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షకార్యదర్శులు ఆకుల ఆనంద్, దొంతరమోని రాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ లక్ష్మన్‌రావు తదితరులున్నారు.

## వానాకాలం పంటల పరిశీలన

**ఆమనగల్లు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. వానాకాలం సాగు చేసిన పంటలను పరిశీలించి వాటిలోని సమస్యలను గుర్తించి రైతులతో మాట్లాడారు. మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి, చింతలపల్లి, మేడిగడ్డ గ్రామాలలో పంటలు పరిశీలించారు. ఈమేరకు పురుగుల నివారణ బెడదను తొలగించేందుకు 1.5 గ్రాముల ఎసిఫేట్‌ను లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు దుడ్డు లింగయ్య, లక్ష్మమ్మ, కొప్పు రాములయ్య, జంగయ్య, కర్నాటీ ఆనందరెడ్డి తదితరులు ఉన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఏఓ అరుణ కుమారి

# చేవెళ్లకు కావడి తిరుపతిరెడ్డి సేవలు అవసరం

**-స్వార్థ రాజకీయ నాయకులకు బుద్ధి చేప్పాలి**
**-రాజకీయాల్లోకి యువత ముందుకు రావాలి**
**-చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి**

**చేవెళ్ల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**
చేవెళ్ల అభివృద్ధికి ఏ రాజకీయ నాయకుడు చేయని సహకారం కావడి తిరుపతిరెడ్డి చేశాడని, చేవెళ్లకు కావడి తిరుపతి రెడ్డి సేవల అవసమని చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి అన్నారు. ఏలాంటి పదవి లేకుండా చేవెళ్లకు చిరస్థాయిగా ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని, తన స్వంతంగా తన గ్రూపు సభ్యుల తరుపున టిటిడి కళ్యాణ మండపం నిర్మించేందుకు విరాళంగా అందజేసిన మహాగోప్ప వ్యక్తి అన్నారు. చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో టిటిడి కళ్యాణ మండపం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలంటే ప్రజల కంట్రీ బ్యూషన్‌గా 40 లక్షలు చెల్లించాలని షరతూ విధించడంతో వెంటనే మా చేవెళ్ల ప్రజల తరుపున 40 లక్షల రూపాయలను కెటిఆర్ గ్రూప్ చెల్లించేందుకు ముందుకు వచ్చి చేల్లించారన్నారు. చేవెళ్లలో ఎంతో మంది కోటీశ్వరులు, రాజకీయ నాయకులున్నారు, కాని ప్రజలకు ఉపయోగపడే పనికి విరాళం అందజేయాలన్నా గోప్ప మనసు మాత్రం కావడి తిరుపతిరెడ్డికి మాత్రమే ఉండటం విశేషమన్నారు. చేవెళ్ల అభివృద్ధికి కావడి తిరుపతిరెడ్డి మరింతగా సహకరించాలని చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ నత్తి క్రిష్ణారెడ్డి కోరారు. స్వార్ధ రాజకీయ నాయకులకు తగిన బుద్ది చేప్పేందుకు యువత ముందుకు రావాలన్నారు. తమ రాజకీయ ఉనికి కోసం రాజకీయం చేస్తున్న నాయకులను తరిమి కోట్టేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలిపునిచ్చారు.

# కనుల పండువలా వినాయక శోభాయాత్ర

**-నందిగామలో ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నందిగామ సెప్టెంబర్29,ప్రభాతవార్త :**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నందిగామలో జరిగిన నిమజ్జన శోభాయాత్రలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పూజలు చేసి ప్రారంభించారు. సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన వేడుకల్లో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ శోభాయాత్ర కనుల పండువలా కొనసాగించడంలో సఫలీకృతులైయ్యారు. పండగ వాతావరణలో మహిళలు బతుకమ్మ ఆటపాటలు, యువకుల ఆలావ్, కోలాటాలు చూపరులను కనువిందు చేశాయి. ఉల్లాసంగా , ఉత్సాహంగా సాగిన ఊరేగింపులో ఎమ్మెల్యే సైతం యువకులతో కలిసి స్టేపులేశారు. కళ్ల మిరుమిట్లు కొలిపే చత్తర్ లైటింగ్‌లో నందిగామకు కొత్తకళ వచ్చినట్లయింది. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**ధన్యవాదాలు తెలిపిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్**
నందిగామ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరుపుకున్నందుకు మండప నిర్వాహకులకు, ప్రజలకు, యువతీ యువకులకు, ప్రజాప్రతినిధులకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ ధన్యవాదాలు తెలిపారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొని పోలీసులకు సహకరించినందుకు ఆయన నిర్వాహకులను, ప్రతి ఒక్కరిని అభినందించారు.



నందిగామలో నిమజ్జనోత్సవ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే

## ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సర్వసాధారణం



బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలును సన్మానిస్తున్న నాయకులు

**కొత్తూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**
ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సర్వసాధారణమని మాజీ ఎంపీటీసీ అనురాధకృష్ణ గౌడ్ అన్నారు. బదిలీపై వెళ్తున్న కొత్తూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అనురాధకృష్ణగౌడ్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా అనురాధ కృష్ణగౌడ్ మాట్లాడుతూ.... ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తన విద్యాబోధనతో అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారని, ఆమె తన సామర్థ్యంతో కొత్తూర్ జడ్పీహెచ్ఎస్‌కు ఎంతో పేరు తెచ్చారని, భాగ్యమ్మ సేవలు మరువలేనివన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమోని శ్రీను ముదిరాజ్, విష్ణు, శ్రీశైలం, బాలు తదితరులు ఉన్నారు.

## గురుకుల టీచర్ స్వాతికి ఫిజిక్స్‌లో డాక్టరేట్

**మొయినాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని ఎత్బార్‌పల్లి రెవెన్యూలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రి కళశాల వికారాబాద్‌లో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న దాసరి స్వాతి పిహెచ్.డి పట్టా పోందారు, చత్తిస్‌గడ్‌లని ఐఎస్‌బిఎం యూనివర్సిటి నోటిఫికెషన్ జారిచేసింది, స్వాతి లెక్చరర్‌గా గత 4 సంవత్సరాలుగా తోల్కట్ట, ఎత్బార్‌పల్లి గ్రామ పరిదిలోని గురుకుల మహిళ డిగ్రి కళశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు, తన యోక్క చురుకైన మెలుకువలతో విద్యార్దులకు భోదించి అందరి మన్నల్ని పోందారు, ఎంతో మంది విద్యార్దులకు ప్రతిష్టాత్మక యూనివర్సిటిల్లో పిజిలో ప్రవేశం పోందడానికి కోచింగ్ ఇవ్వడంతో పాటు ఇతర విధాలుగా విద్యార్దులకు సహయ సహకారాలు అంధించారు, డా. ఎన్ కుమారాస్వామి పర్యావేఖనలో ఎక్స్‌ప్లోరింగ్ మల్టీ ఫంక్షన్‌లో (ప్రాపర్టీస్ ఆఫ్ మాంగనైట్ బేస్డ్, మల్టీ ఫెర్రాయిక్స్ ఇన్‌సైట్స్ ఫ్రం, స్ట్రక్చరల్ స్పెక్ట్ర స్కోపిక్ డై ఎలక్ట్రిక్ అండ్ మాగ్నటిక్, ప్రాపర్టీస్ అనే అంశం పై చత్తీస్‌గడ్ ఐఎస్‌బిఎం యూనివర్సిటిలో సిద్దాంత గ్రంథం సమర్పించి పిహెచ్‌డి పట్టా పోందారు, స్వాతి లెక్చరర్ కష్టమైన మరియు క్లిష్టమైన అంశాన్ని ఎంచుకోని పి.ఎచ్.డి పట్టా పోందడం పట్ల సహ అధ్యాపకులు, కుటుంబ పభ్యులు మర్షం వ్యక్తం చేశారు, తనకు పి.ఎచ్.డి చేసే అవకాశం కలిపించిన యునివర్సిటి వైస్ ఛాన్సలర్ కు రిజిస్ట్రార్‌కు సిద్దాంత గ్రంథం సమర్పించడంలో ప్రోత్సహించిన భర్తకు , కుటుంబ సభ్యులకు కాలేజి ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ శర్మకు ప్రత్యేకంగా కృతజ్ఞాతలు తెలియజేశారు.

## మేడిపల్లి నక్కర్త గ్రామంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమ దృశ్యం

**యాచారం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం రాత్రి మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, దోసు అఖిల కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మురుగు శివలీల రమేష్, ఉపసర్పంచ్ ఆలంపల్లి సత్యమ్మ, వార్డు సభ్యులు గడ్డం కుమార్, అంబేద్కర్ యువజన సంఘం, సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేను కాంగ్రెస్...బిఆర్ఎస్ కాదు

**-దయా చేసి నా పోటోను బిఆర్ఎస్ ఫ్లెక్సీలో వేయకండి**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజామోయినుద్దీన్**



ముడిమ్యాల్లో బిఆర్ఎస్ బ్యానర్లో వేసిన పోటోను తొలగించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజామోయినుద్దీన్

**చేవెళ్ల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**
నేను ..కాంగ్రెస్ ...బిఆర్ఎస్ కాదు..దయా చేసి నా పోటోను బిఆర్ఎస్ ఫ్లెక్సీలో వెయకండి అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజామొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం ముడిమ్యాల గ్రామ పరిసరాల్లో తన పోటోతో వెలిసిన బిఆర్ఎస్ ఫ్లెక్సీలో తన పోటోను తోలగించుకున్నారు. శనివారం ముడిమ్యాల గ్రామానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపనకు విచ్చేస్తున్న మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపి రంజీత్‌రెడ్డి, ఏమ్మెల్యే కాలే యాదయ్యలకు స్వాగతం సుస్వాగతం అంటూ బిఆర్ఎస్ నాయకుడు షేక్ ఆరిఫ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఖాజామొయినుద్దీన్ పోటో వేయడంతో అంగ్రహించిన ఖాజామొయినుద్దీన్ బిఆర్ఎస్ ఫ్లెక్సీలో తన పోటోను వేయకండి అంటూ తన పోటోను తానే కట్ చేసుకుంటూ సోషల్ మిడియాలో పోస్టు చేశారు. ఇకముందు బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసుకునే బ్యానర్‌లో తన పోటోను మళ్లీ వాడకండి అంటూ చేసిన పోస్టు తీవ్ర చర్చకు దారితిసింది.

## మెరీ మిట్టి-మెరా దేశ్ .. అమృత్ కల్‌శ్ యాత్ర కార్యక్రమం



హకీంపేట్-సింగాయిపల్లిలోని పోస్టు ఆఫీస్‌లో మెరీ మిట్టి-మెరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న నార్త్ సబ్ డివిజన్ ఎఎస్‌పి సాగర్ దండెప్ప, పోస్టల్ అధికారులు, సిబ్బంది, సిఐఎస్ఎఫ్ (నిసా) అధికారులు, సిబ్బంది దృశ్యంతత

**శామీర్‌పేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త**
హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల్లో గల సిఐఎస్ఎఫ్ గేట్-2లోని పోస్టాఆఫీస్‌లో మెరీ మిట్టి, మెరా దేశ్ కార్యక్రమాన్ని పోస్టల్ అధికారులు, సిబ్బంది నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్-సింగాయిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న సిఐఎస్ఎఫ్ గేట్-2లో గల పోస్టాఆఫీస్‌లో మెరీ మిట్టి-మెరా దేశ్ కార్యక్రమాన్ని జాతీయ పతాకాలను పట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. మెరీ మిట్టి-మెరా దేశ్ అమృత్ కలశ యాత్ర సందర్భంగ కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు ప్రతిజ్ఞ చేశారు. ఎఎస్‌పిఓస్ పోస్టల్ నార్త్ సబ్ డివిజన్ ఎఎస్‌పి సాగర్ దండెప్ప, పోస్టల్ శాఖ అధికారులు, పోస్టు మాస్టర్, సిబ్బంది, సిఐఎస్ఎఫ్ (నిసా) అధికారులు, సిబ్బంది, సింగాయిపల్లి ప్రాధమిక పాఠశాల విద్యార్థులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెరా దేశ్-మెరీ మట్టి కార్యక్రమంను చేపట్టి ప్రతిజ్ఞను పోస్టల్ అధికారులు, సిబ్బంది, సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని చేశారు. ఈ సందర్భంగ పలువురు మిట్టిని కలశంలో యాత్రలో భాగంగ సేకరించారు. దీనిలో వారితో పాటు సింగాయిపల్లి ప్రాధమిక పాఠశాల విద్యార్థులు కూడ పాల్గొన్నారు.

## మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



మైసిగండి మైసమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ

**కడ్తాల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :**
మైసిగండి మైసమ్మను శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకుని మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల ఎంపిపి కమ్లిమొత్యనాయక్, ఆమన్‌గల్ ఎంపిపి అనిత విజయ్, నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, డా. శ్రీనివాస్, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## హమీదుల్లా నగర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



**శంషాబాద్ సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండల పరిధిలోని హమీదుల్లా నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి పూజల అనంతరం శుక్రవారం నిమజ్జనం చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి భాజభజంతరీలతో భజనలు చేస్తూ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ యాదవ్ ,చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ మాధవి యాదగిరి, మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, కమిటీ అధ్యక్షుడు మల్లేష్, యూత్ అధ్యక్షుడు భాను, వార్డు సభ్యుడు సురేందర్, దనపాల్ రెడ్డి, భిక్షపతి, ఉదయ్, రవిందర్, వెంకటేష్, శ్రీకాంత్, మల్లారెడ్డి, రమేష్, రాజేష్, జగన్, నవీన్, నరేష్, ఆనంద్, కార్తీక్, శ్రీకాంత్, అజయ్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## మట్టికి ప్రణామాలు...వీరులకు వందనాలు

**-కామునిభాయి లక్ష్మయ్య**



**శంషాబాద్ సెప్టెంబర్29,ప్రభాతవార్త :**
నా దేశం నా మట్టి, మట్టికి ప్రణామాలు వీరులకు వందనాలు అంటూ పెద్ద గోల్కొండ గ్రామ సర్పంచ్ కామునిబాయి లక్ష్మయ్య మాతృభూమికి వందనం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినా నా దేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్ద గోల్కొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప నరసింహ గౌడ్, గ్రామ కార్యదర్శి సుజాత, పంచాయతీ సభ్యులు బోయిన శ్రీశైలం ముదిరాజ్, కట్ట వెంకటేష్, సాయిలమ్మ, శ్రావణి, మణెమ్మ, అమృత, సురేష్ యాదవ్, మాచర్ల యాదయ్య, ఎంపిటిసి యాదగిరి, మల్టీపర్పస్ వర్కర్స్ దేశసాగ బాలరాజ్, మాచర్ల నరసింహ, నాగారం గణేష్, దేశపాగ నరసింహ, లక్ష్మమ్మ, సుజాత రాణి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత జీవితం

**- జడ్పీటీసీ అనురాధపత్యనాయక్**



డిక్షనరీ పుస్తకాలను అందజేస్తున్న జడ్పీటీసీ అనురాధపత్యనాయక్

**ఆమనగల్లు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:**
క్రమశిక్షణ, అంకితభావంతో మెలిగి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమనగల్లు జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ అన్నారు. విద్యతోనే ఉన్నత జీవితం సాధ్యమవుతుందని, సమాజాభివృద్ధికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో శుక్రవారం 'వన్ వన్ వర్డ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. విద్యార్థులకు సమకూర్చిన ఇంగ్లీస్ డిక్షనరీలను ఆమె వారికి అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యను నిర్లక్ష్యం చేసి భవిష్యత్తును అంధకారం చేసుకోరాదని సూచించారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యం వైపు సాగాలని, ప్రాథమిక దశ నుండే ప్రతి విద్యార్థి కలలను కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. అనంతరం వసతి గృహం నిర్వహణ తీరును, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పూసలి భాస్కర్, విఠాయిపల్లి రమేష్, వడ్డె వెంకటేష్, లండం యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఆశావర్కర్ల, అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



తహసీల్దారు విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు



డిమాండ్‌ల సాధన కొసం సమ్మెచేస్తున్న అశార్కర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా నాయకులు సరస్వతి

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 29,(ప్రభాతవార్త):** ఆశ వర్కల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటీయు మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల తహసీల్దారు విజయ్‌కుమార్‌కు ఆశ వర్కర్ల సమస్యల పరిష్కరంపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రాములమ్మ, పావని, మమత, యాదమ్మ, శశికళ, బాలమణి, అనురాధ, జయమ్మ, పర్వీన్‌బేగం, కవిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో..**

**కందుకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** రోజుల తరబడి కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెపై ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని విడనాడి వారి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని అశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సరస్వతి డిమాండ్ చేశారు. ఒకవైపు అశావర్కర్లు, మరోవైపు మద్యాహ్నబోజన కార్మికులు, అంగన్వాడీ కార్మికులు సమ్మెబాట పట్టారని ప్రభుత్వ మొండి వైఖరి వలననే ఈ కార్మికులంతా సమ్మెబాట పట్టడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో ఆయా సంఘాలు చేపట్టిన నిరవదిక సమ్మెలో పాల్గొనికార్మికులను ఉద్దేశించి మాట్లాడారు...అశావర్కర్ల, అంగన్వాడీవర్కర్ల, ప్రభుత్వం పాఠశాలలో మద్యాహ్నబోజనం అందిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. అదేవిదంగా కార్మికులకు రావలసిన నెలనెల బిల్లులు సకాలంలో రావడం లేదని కార్మికులకు ప్రభుత్వం ఇవ్వవలసిన నెలనెల జీతాలు సంవత్సరాలు గడుస్తున్నా అందడం లేదని దుయ్యబట్టారు. ఈ విషయంలో ప్రభుత్వం దృష్టిపెట్టి కార్మికుల సమస్యలను పెద్దమనసుతో అర్థం చేసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్, అయా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త) :** తాము సమస్యల కోసం సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవటంతో గురువారం నాడు మండల కేంద్రంలో బిక్షాటన చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపీఐ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఆయాలు దుకాణాలు, హోటళ్ల దగ్గరకు వెళ్లి బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మాణెమ్మ, రమాదేవి, లింగమ్మ, భాగ్య, భారతమ్మ, శ్రీలత, ఎల్లమ్మ, రజియా బేగం పాల్గొన్నారు.

**తహసీల్థార్‌కు వినతి పత్రం ఇచ్చిన ఆశ వర్కర్లు..**



బిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు.



వినతి పత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు.

తాము గత 5 రోజులుగా సమ్మె చేస్తున్నప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా శుక్రవారం నాడు సీపీఐ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కె.రమేష్‌కుమార్‌కు ఆశ వర్కర్లు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంగ జయమ్మ, జ్యోతిగౌడ్, పారిజాత, సుగుణ, సువర్ణ పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపిస్తాం

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్**



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్

**పెద్దేముల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చూపిస్తామని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, జడ్పిటిసి ధారాసింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని పాషపూర్, రచ్చకట్టతాండా, ఓంల నాయక్‌తాండా, జైరాంతాండాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని, అభివృద్ధి, సంక్షేమం చేసామంటు గొప్పలు చెబుతున్నారే తప్పా చేసిందేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతామని అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీ విజయంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, తట్టెపల్లి యంపిటిసి శంకర్, శివరాం, బాబుసింగ్, నారాయణ, ఆనందచారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**ధారూర్ సెప్టెంబర్29, ప్రభాతవార్త :** ధారూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సత్య నారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీపై కేంద్ర బృందం షూటింగ్



కేరెల్లి గ్రామంలో ఫార్మేషన్ రోడ్డును చిత్రీకరిస్తున్న కేంద్ర బృందం

**ధారూర్ సెప్టెంబర్29, ప్రభాతవార్త :** మినిస్టర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆదేశాల మేరకు నేషనల్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన బృందం శుక్రవారం మండలంలో పర్యటించింది. మండల పరిధిలోని కేరెల్లి, నాగసమందర్, మోమిన్ కలాన్ గ్రామాలను సందర్శించారు. కేరెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం పని, దీని ద్వారా పిల్లలకి ఉపయోగాలు, అదేవిధంగా ఉపాధి హామీ వల్ల జరిగే ఫార్మషన్ రోడ్డు విధానాన్ని రైతులకు ఉపయోగాలను చిత్రీకరించారు. నాగసమందర్ గ్రామంలో ఉన్నతి కార్యక్రమంలో టైలరింగ్ శిక్షణ తీసుకున్న మహిళల గురించి తెలుసుకున్నారు. దక్రభవనంలో శిక్షణ పొందుతున్న మహిళను వారు చిత్రీకరించారు. అనంతరం మోమిన్‌కాలన్ గ్రామంలో జాబ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్‌డిసి అనుపమ్ శ్రీవాస్తవ్, డిఆర్డిఏ ఈసి సైదులు, ఎంపివో షఫీ ఉల్లా ఖాన్, ఏపిఓ సురేష్, ఈసి రమేష్, ఎపిఎం శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ వినయ్, వెంకట దాస్ సర్పంచ్‌లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి

**-యూటీఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి గౌరారం గోపాల్**

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** టెట్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని బొంరాస్‌పేట్ మండల యూటీఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి గౌరారం గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) తప్పనిసరిగా ఉత్తీర్ణత పొందాలని ఎన్‌సిటీఇ 2010 లో ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వులను అనుసరించి 23.08.2010నుండి ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ పాసుకావాలని, అంతకుముందు నియామకమైన వారికి టెట్ నుండి మినహాయింపును ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత షెడ్యూల్‌లో ఇవ్వనున్న ప్రమోషన్లకు టెట్‌తో సంబంధంలేకుండా చూడాలన్నారు. హైకోర్టు తీర్పుప్రకారం 2010 తర్వాత నియామకమైన వారికి సీనియరిటీ, అర్హతల ప్రకారం ప్రమోషన్లు ఇస్తూనే టెట్ ఉత్తీర్ణతకు ఐదు సంవత్సరాల సమయం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దినదినాభివృద్ధి చెందుతోంది

**-సర్వసభ్య సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి**

**పూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** పూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం దినదినాభివృద్ధి చెందుతోందని పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు నగలపై 1472 మందికి రూ.797.51 లక్షల రుణాలు, 1294 మంది రైతులకు రూ.885.14 లక్షలు స్వల్పకాలిక రుణాలు, 568మంది రైతులకు రూ.912.07 లక్షల ధీర్ఘకాలిక రుణాలు సంఘంనుండి ఇచ్చినట్లు వివరించారు. ఇద్దరికి రూ.1.69 లక్షలు ఎస్ఎఫ్ఎస్ రుణాలు ఇచ్చామన్నారు. సంఘంలో 6226 మంది మెంబర్షిప్ వాటాలు రూ.199.59 లక్షలు, 2799 మంది సేవింగ్స్ అకౌంట్ ద్వారా రూ.24.04 లక్షలు, 106మంది ఫిక్స్‌డిపాజిట్ ద్వారా రూ.94.22 లక్షలు ఉన్నట్లు తెలిపారు. రైతులు పంటపొలాల్లో వాడే యూరియా, డిఎపికి బదులుగా ప్రభుత్వం గుర్తించిన ఇఫ్కోనానో యూరియా, నానోడిఎపి ద్రవ పదార్థాన్ని వాడడంవల్ల పంటలు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇఫ్కోనానో యూరియా, నానోడిఎపి ద్రవపదార్థాన్ని వాడకంవల్ల వచ్చే లాభాలపై రైతులకు కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వీరయ్యాగౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పి నర్సింహ్మారెడ్డి, డైరెక్టర్లు వెంకటయ్య, చెన్నయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, సిఈఓ జంగయ్య, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



పూడూరు పిఎసిఎస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు

# ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**కడ్తాల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ముస్లింలకు రక్షణగా ఉంటున్నదని స్పష్టం చేశారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబిఎ గార్డెన్‌లో కల్వకుర్తి నియోజకవర్గంలో మాడుగుల, ఆమన్‌గల్, తలకొండపల్లి, కడ్తాల్ నాలుగు మండలాలకు 93, కుట్టు మిషన్లు, ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఆమన్‌గల్ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసిలు జర్పుల దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేష్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి 93 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఆలోచనా విధానం మేరకు రాష్ట్రంలోని అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని క్రిస్టియన్, మైనార్టీలు ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో అందరూ సమానంగా ఉండాలనేది సీఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. ప్రతి సంక్షేమ పథకం అమలులో కరుణ, దయ, మానవత్వం ఉంటుందని, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వారే ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. ముస్లిం నిరుపేద యువతులకు షాదీముబారక్, విద్యార్థులకు మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో ఒకేసారి 204 రెసిడెన్షియన్ పాఠశాలలు ప్రారంభించామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంత్‌రెడ్డి, శంకర్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, నిట్ట నారాయణ, పగడాల రవి, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, గుర్క కృష్ణయ్య యాదవ్, ఎంపిటిసి సభ్యులు లచ్చిరామ్‌నాయక్, బొప్పిడి గోపాల్, ప్రియ రమేష్‌నాయక్, ఉపసర్పంచ్ రామకృష్ణ, సీనియర్ నాయకులు గౌని లాలయ్యగౌడ్, దశరథ్‌నాయక్, రమేష్, రాజేందర్‌యాదవ్, మైనార్టీ నాయకులు ఖలీల్, ఖాదర్, నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, ముస్లిం మహిళలు, జిల్లా మైనార్టీ అధికారులు మానయ్య, జోషి, కృపవల్లి పాల్గొన్నారు.



ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

# అసమర్ధ పాలనపై ఉక్కుపాదం

**-రోడ్డు వేయండి లేదా దిగిపోండి**
**-రోడ్డు పూర్తయ్యేదాకా ఆందోళనలు తప్పవు**
**-బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ ముదిరాజ్**



ధర్నా నిర్వహిస్తున్న బిజేపి నాయకులు

**కుల్కచర్ల సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** రోడ్డును అసంపూర్తిగా పూర్తి చేయడం వల్ల గ్రామ ప్రజలే కాకుండా ఇతర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం రోడ్డును పూర్తి చేసి సహకరించాలని మండల పార్టీ అద్యక్షుడు గాదె మమిపాల్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ జానకిరామ్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్డు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి నిత్యం పదిసార్లైనా కుల్కచర్ల మండలంలో పర్యటిస్తారని ఆయపకు తెలియకుండా రోడ్డు పనులు ఆగిపోలేదని అన్నారు. కంకర తేలిన రోడ్డులో వాహానాలు వెల్లడం ద్వార రాళ్ల తగిలి చాలా మంది ప్రమాదాలకు గురి అయ్యారని తెలిపాను. స్వతమహాగా డాక్టర్ అయున జానకిరామ్ పదుల సంఖ్యలో ప్రజలకు ప్రథమ చికిత్స చేశారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డును పూర్తి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్, బిజేవైఎం మండల అద్యక్షుడు గడుసు మహిపాల్, చెల్లాపూర్ కొండా అంజి, పాత్రికేయుడు గుండుమల్ల రాజు, అంతారం గోపాల్, ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్ మండల కార్యదర్శి పంతులశివ, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి



పరిగిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు



తాండూరులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

**పరిగి సెప్టెంబర్29, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగస్తులు చేస్తున్న నిరవదిక సమ్మెకు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, నియోజకవర్గ పరిరక్షణ సమితి, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ...అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీసం వేతనం 26 వేల అందించి వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించని యెడల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అక్టోబర్ 3వ తేదిన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జీవిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్‌సింగ్ నాయక్, పిఎన్‌పిఎస్ కమిటీ సభ్యుల రాజు, కళాబృందం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు టౌన్ సెప్టెంబర్29, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని మండల కార్యాలయంలో అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు టిజెసి కౌన్సిలర్ సోమశేఖర్, కాంగ్రెస్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు సంతోష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌లు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ వెంటనే పరిష్కరించాలని కోరారు. అదే విధంగా అంగన్‌వాడీలపై అధికారులు వేధింపులు ఆపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని లేనిచో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌నస అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూరు ప్రాజెక్టు అధ్యక్షులు బేబి, కార్యదర్శి సుధారాణి, ఉపాధ్యక్షులు బాలమణి శశికళ, శోభ రామంజమ్మ, రాజేశ్వరి సుజాత, రాధా మనిమాల లక్ష్మి, సరస్వతి రామాదేవి, లలిత అంజమ్మ, సహకార్యదర్శులు తిరుమలమ్మ, హారతి చంద్రకళ, మారుతమ్మ, సంధ్య రాణి, సవిత పద్మ, వసంత వాణి, అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ నర్సమ్మ సంధ్యా భారతి, విజయ లక్ష్మి, శ్యామల శాంత పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**- మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం**
**- ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న**
**- కార్మికులకు ప్రత్యేక బీమా సౌకర్యం ఏర్పాటు**

**తాండూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** అనునిత్యం పట్టణ పరిశుభ్రత కోసం సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతందని మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, పరిపాలన విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేశారు. అదేవిదంగా వైద్య పరీక్షలు చేయించుకున్న కార్మికులకు చైర్‌పర్సన్ స్వప్న పండ్లను పంపిణీ చేశారు. కార్మికుల ఆరోగ్య భరోసాగా వారికి ప్రత్యేక భీమా సౌకర్యం కల్పించి భీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ... తాండూరు పట్టణ పరిశుభ్రతలో మున్సిపల్ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి రోజు చెత్తా, చెదారం మురుగు కాల్వల శుభ్రత కోసం పనిచేస్తున్న కార్మికులకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులకు ప్రత్యేక భీమా సౌకర్యం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కమిషనర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, మేనేజర్ నరేందర్‌రెడ్డి, డిఈఈ ఖాజా హుసేన్, మున్సిపల్ కౌన్సిలర్లు రత్నమాల, నీరజా, సంగీత ఠాకూర్, ప్రవీణ్‌గౌడ్, ముక్తార్ నాజ్, భీంసింగ్, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రామ్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటయ్య, కిష్టయ్య, ఆర్ఐ ఆంజనేయులు, ఈఈ ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న.

## హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ మృతి తీరనిలోటు : ఎంపిపి



అవుశాపూర్‌లో వ్యవసాయశాస్త్రవేత్త ఎంఎస్. స్వామినాథన్ మృతి పట్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** వ్యవసాయ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ మృతి దేశానికి తీరనిలోటని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్త అయిన స్వామి నాథన్ మృతి పట్ల ఎంపీపీతో పాటు రైతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పెను విప్లవం సృష్టించిన ఘనుడు స్వామినాథన్ యని అన్నారు. జన్యు శాస్త్రనిపుణుడని అన్నారు. హరిత విప్లవ పితామహుడని పిలిచే స్వామి నాథన్ వ్యవసాయరంగంలో విప్లవవాత్మక మార్పులు చేసిన గొప్పవ్యక్తియని అన్నారు. ఆయన మరణం పట్ల దేశయావత్తూను తీవ్ర దిగ్భ్రాంత్రిని వ్యక్తంచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ పోచిరెడ్డి, మాజీ సర్పంచ్ పి. రమేష్, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, గ్రామ నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి, ఏనుగు మశ్చేందర్ రెడ్డి, పి. సాయిలు, మధుసూదన్ రెడ్డి, ఎం.నర్సింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సభ్యులు యూసుఫ్‌ను పరామర్శించిన రేవంత్‌రెడ్డి



టీపీసీసీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రేవంత్‌రెడ్డి

**కొడంగల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** కొడంగల్ పట్టణానికి చెందిన టీపీసీసీ సభ్యులు ఎండీ.యూసుఫ్ కుటుంబ సభ్యులను టీపీసీసీ అధ్యక్షులు ఎంపీ రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవలే యూసుఫ్ తల్లి మృతిచెందిన విషయం తెలుసుకున్న రేవంత్‌రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యూసుఫ్ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నేడు యాచారం సహకార సంఘ సర్వసభ్య సమావేశం

**యాచారం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** నేడు యాచారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈవో నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, స్థానిక సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్లు హాజరుకానున్నట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జనం



.నిమర్జన కార్యక్రమంలో పాల్గోన్న మహిళలు.

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా భక్తిశ్రద్దలతో వినాయకుని నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. 11రోజుల పాటుగా వినయకునికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించిన భక్తులు శుక్రవారం మండల కేంద్రంతోపాటు మెట్లకుంట, ఏర్పుమళ్ళ తదితర గ్రామాలలో వినాయకుడి మహప్రసాదంకు వేలంపాటనిర్వహించిన అనంతరం మహిళలు, యువకులు, గ్రామపెద్దలు, ఆలయకమిటీ సభ్యులు ఆటపాటలతో ఉరేగింపుగా గ్రామాల్లో తిరుగుతూ సమీప చెరువులలో నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలప్రజలు పాల్గోన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కడ్తాల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మసత్యం, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక జడ్పీటిసి దశరథ్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, ఎంపిటిసి లచ్చిరాంనాయక్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, మంగళపల్లి నరసింహ, బిక్షపతి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి



**పరిగి సెప్టెంబర్29, ప్రభాతవార్త :** పరిగి పురపాలక ఎంపిడివో కార్యాలయంలో శ్రీ సాయి దంత వైదనయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎంపిపి అరవింద్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండలాధ్యక్షుడు ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దంత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేష్, రవీంద్ర, కార్యాలయ అధికారులు ఎంపిడివో, ఎంపివో, దంత వైద్య బృందం, పాల్గొన్నారు.

## నేడే కందుకూరు పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

**కందుకూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సమకార సంఘం సర్వసభ్య సమావేశం 30 వతేదీ శనివారం జరుగుతుందని పిఎసిఎస్ కార్యదర్శి ఎన్ యాదగిరిరెడ్డి తెలిపారు. సంఘం కార్యాలయం అవరణలో ఉదయం 11.30 గంటలకు సంగం అధ్యక్షులు దేవరశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సంఘం ప్రగతి నివేదిక, సభ్యులకు సంఘంద్వారా అందిస్తున్న సేవలు, అధ్యక్షుల వారి అనుమతి మెరకు ఇతర అంశాలపైన చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులు పాలకవర్గం సభ్యులు, అహ్వానితులు సకాలంలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికార్యదర్శి కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : కౌన్సిలర్ మంగజగదీశ్వర్



పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ బర్ల మంగజగదీశ్వర్

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి కౌన్సిలర్ బర్ల మంగజగదీశ్వర్ అన్నారు. స్వచ్ఛత లీగ్ 2.ఒ కార్యక్రమంలో భాగంగా 'ఏక్ తారీఖ్ ఏక్ గంట' శ్రమదాన కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపాలిటీలోని 21వ వార్డులో నిర్వహించారు. పారిశుద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...ప్రజలు భహిరంగా ప్రదేశాలల్లో చెత్తను వేయకుండా మున్సిపాలిటీ వాహనాలల్లోనే వేయాలని సూచించారు. అదేవిదంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదులు వచ్చే ప్రమాదం ఉండదని చెప్పారు. కార్యక్రమంలో సినియర్ నాయకులు ఎం.మల్లారెడ్డి, జి.పాపిరెడ్డి, కానుగుల మహేష్, బ్రిజ్ కిషోర్, వార్డు ఆఫిసర్ మనీష్ కుమార్, మున్సిపల్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## గునగల్ గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**యాచారం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** మండలంలోని గునగల్ గ్రామ సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గునగల్ గ్రామాభివృద్ధిలో భాగంగా ఓపెన్ డ్రైనేజి నిర్మాణ పనులకు రూ. 20 లక్షలు, కూరగాయల మార్కెట్ యార్డుకు రూ. 5 లక్షలు, ఎరుకల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు ప్రొసీడింగ్‌లను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ కాశమల్ల ఇందిరా శ్రీనివాస్, ఉపసర్పంచ్ భీమ్ యాదవ్, విఎస్ఎస్ చైర్మన్ కుంటి నర్సింహ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అచ్చన రమేష్, ప్రధాన కార్యదర్శి కుంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలకు గ్రామశాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు.



ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి